
క్లుప్తంగా

సిల్వర్ మెడల్ విజేతకు సత్కారం



అవనిగడ్డ: దీర్ఘకాల వ్యాధి భారిన పడి చికిత్స పొందుతున్న 50 మంది పేద చిన్నారులకు రూ.50 వేలు విలువైన పౌష్టికాహార కిట్లను పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాస్ అందించారు. ఆయన స్వగృహంలో గురువారం జరిగిన కార్యక్రమం నిర్వహించారు. వీరి పరిస్థితిని చైల్డ్‌ఫండ్ ఇండియా ప్రతినిధి కోటేశ్వరమ్మ పారిశ్రామిక వేత్త విక్కుర్తి దృష్టికి తీసుకెళ్లగా ఈ సహాయం అందించారు. విక్కుర్తి వీర రాఘవయ్య ట్రస్టు నిర్వాహకులు రాంబాబు, విక్కుర్తి తులసి, న్యాయవాదులు రామకృష్ణ, నాంచారయ్య, పులిగడ్డ చంద్ర, పున్నయ్య చౌదరి, బస్వారావు పాల్గొన్నారు. ఇటీవల నార్త్ అమెరికాలో జరిగిన మూయూ థాయ్ బాక్సింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన కొ ల్లాటి అశోక్‌కుమార్‌ని పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాస్ సత్కరించారు. ఉపాధ్యాయులు కమ్మిలి నాంచారయ్య, కోటేశ్వరరావు, బడే వెంకటేశ్వరరావు, బర్మా శ్రీను పాల్గొన్నారు.


ప్రతిభా పురస్కారాలు అందజేత

మోపిదేవి: స్థానిక జెడ్పీ పాఠశాల ఆవరణలో గురువారం కంఠంనేని అచ్చుత రామయ్య స్మారక విద్య పురస్కారాలను జెడ్పీటీసీ మెడబలిమి మల్లిఖార్జునరావు అందజేశారు. దివంగత కామ్రేడ్ మాజీ సర్పంచ్ అచ్చుతరామయ్య జ్ఞాపకార్థం 13వ విడత స్మారక విద్య పురస్కారాలు ట్రస్ట్ అందిస్తున్నట్లు తెలిపారు. కంఠంనేని కుటుంబ సభ్యులు ప్రతి ఏటా 10లో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులు వన్నెంరెడ్డి లావణ్య (ప్రథమ), జి.జాషువా (ద్వితీయ), పెదసింగు హేమ (తృతీయ)లకు ఒక్కొక్కరికి రూ.10 వేల వంతున నగదు బహుమతులు అందజేశారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదివి జెడ్పీపాఠశాలలో ప్రవేశించిన ముగ్గురు విద్యార్థులు వరికూటి సుబ్రహ్మణ్యం, తోట ధనసూర్య కార్తీక్‌సాయి, పరసా సన్నీలకు కూడా కొత్త సైకిల్స్ అందజేశారు. హెచ్ఎం జయంతి అధ్యక్షతన మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరావు, పాఠశాల ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ సీహెచ్ లక్ష్మి, ట్రస్టీ ప్రతినిధులు పాలడుగు రత్నబాబు, కంఠంనేని శ్రీనివాసరావు, కంఠంనేని కుటుంబరావు, కావూరి కోదండరామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్పుల పంపిణీ

భావదేవరపల్లి(నాగాయలంక): స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆరుగురు బలహీన వర్గాల విద్యార్థులకు రూ.3 వేలు, రూ.5 వేల చొప్పున భావదేవరపల్లిలోని కెనరాబ్యాంకు అధికారులు గురువారం స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్.ఎం ఏ.జ్యోతిర్మయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఈడే ఫణికుమార్ 3,4,5 తరగతులు చదువుతున్న అర్హత కలిగిన ముగ్గురికి రూ.3 వేల చొప్పున, 6 నుంచి పదో తరగతి లోపు అర్హత కలిగిన మరో ముగ్గురికి రూ.5 వేల చొప్పున అందజేశారు. శ్రీఅన్నపూర్ణదేవి ఆలయ ధర్మకర్త పూషడపు నిరంజనరావు వితరణతో పదో తరగతిలో ప్రతిభ చాటిన నలుగురు విద్యార్థులకు కలిపి రూ.5 వేలు నగదు అందజేశారు. గ్రామస్తుడు ముమ్మారెడ్డి శ్రీనివాసరావు పాఠశాలకు ఇనుప బీరువా వితరణ చేశారు. సర్పంచి మండలి ఉదయభాస్కర్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు ఎంవీ సాంబశివరావు, ఎస్ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా వక్తృత్వ పోటీలో ధరణి ప్రతిభ



మచిలీపట్నంటౌన్: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి లో నిర్వహించిన కన్జర్వేషన్ పోటీల లో స్థానిక జవ్వారుపేటలోని శ్రీ వెంకటేశ్వర ఇంగ్లిష్ మీడియం పబ్లిక్ స్కూల్‌కు చెందిన స్నేహ ధరణి జిల్లా స్థాయి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. గురువారం స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ధరణికి జేసీ గీతాంజలి శర్మ ప్రశంస పత్రాన్ని, జ్ఞాపకం అందజేశారు.

సీఐ బాధ్యతల స్వీకరణ

అవనిగడ్డ: అవనిగడ్డ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వచ్చిన జి యువకుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయనున్నట్టు చెప్పారు.

రైతులకు బోనస్ పంపిణీ

ఘంటసాల: ఘంటసాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘంలో పాలు పోస్తున్న రైతులకు బోనస్ పంపిణీ చేసినట్లు సంఘం అధ్యక్షుడు గొర్రెపాటి సురేష్ తెలిపారు. పాలకేంద్రంలో ఈ ఏడాది జనవరి 1వ తేదీ నుంచి జూలై 31వ తేదీ వరు పాలు పోసిన 170 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.1కి రూ.10 పైసలు చొప్పున రూ.2,63,807.65 నగదును గురువారం పంపిణీ చేశారు.

సైకిళ్ల పంపిణీ

గూడూరు: మండలంలోని కప్పలదొడ్డి, పోలవరం ప్రభుత్వ పాఠశాలల్లో 7వ తరగతి మొదటి, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు చెన్నై ఎస్‌వీఎం గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండీ కారుపర్తి మధుసూధనరావు ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ చేశారు. గత ఏడాది ఏడవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పోలవరం ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన స్వర్ణ సుశీల, కారుపర్తి మౌనిక, కప్పలదొడ్డికి చెందిన బళ్ల సువర్చల, మేడక సోనికలకు సైకిళ్లు అందజేశారు.

• ఉత్సాహంగా పంద్రాగస్టు వేడుక







పంద్రాగస్టు వేడుకలను గురువారం స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఉత్సాహంగా నిర్వహించారు. గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జాతీయ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ, పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, ఏపీ మాజీ డెప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, ఇన్చార్జి డీఆర్వో శ్రీదేవి, బందరు ఆర్డీఓ ఎం.వాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు అలరించాయి. –సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

కేయూలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



కోనేరుసెంటర్: కృష్ణా విశ్వవిద్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు జాతీయజెండాను ఆవిష్కరించి,గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్‌సీసీ క్యాడెట్‌ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వీసీ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ..

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు జాతీయజెండాను ఎగురవేశారు. సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు. ఇన్‌చార్జ్ ఏఎస్పీ ప్రసాద్, బందరు డీఎస్పీ అబ్దుల్ సుభాన్, పాల్గొన్నారు.

బందరు సబ్‌జైలులో..

బందరుసబ్‌జైలులో వేడుకలను నిర్వహించారు. జైలు సూపరింటెండ్ పిళ్ళా రమేష్ జెండాను ఆవిష్కరించారు.తహసీల్దార్,ఎంపీడీవో,ఆర్డీవో, బందరు డీఎస్పీ కార్యాలయాల్లో అధికారులు జెండా ఆవిష్కరించారు.

కృత్తివెన్ను: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కూనసాని గరుడప్రసాద్ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రతిభ చూపిన సచివాలయ ఉద్యోగులకు ఎంపీపీ, ఎంపీడీవో వరుదు రాంబాబు ప్రశంసాపత్రాలను అందజేశారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ శశికుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పైడిబాబు, పీహెచ్‌సీలో వైద్యులు సాయిసందీప్ పతాకాలను ఆవిష్కరించారు.

గూడూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సంగా మధుసూధనరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.రాజేశ్వరి, గంజాల చింతలమ్మ, కోఆప్షన్ సభ్యుడు కరీముల్లా, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ ఆకూరి శ్రీను పాల్గొన్నారు.


వాడ వాడలా మువ్వన్నెల రెపరెపలు



పెడన తహసీల్దారు కార్యాలయంలో..



నాగాయలంకలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ర్యాలీ



గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో..



పెడన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రాము తదితరులు



భారీ జాతీయ జెండాతో ర్యాలీలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్

మచిలీపట్నంటౌన్: మచిలీపట్నం నియోజవర్గంలో స్వాతంత్ర్య వేడుకలు వైభవంగా నిర్వహించారు. నియోజవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు, వివిధ పార్టీల కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. ఆయా సంస్థల ప్రతినిధులు మువ్వన్నెల జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించి స్వీట్లు పంచారు. స్థానిక కోనేరు సెంటర్లోని స్థూపం వద్ద రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ స్థూపం వద్ద పోలీసుల లాఠీ దెబ్బలను లెక్కచేయకుండా జాతీయ జెండాను ఎగురవేసిన జెండా వీరుడు తోట నరసయ్య విగ్రహాన్ని ఈ ప్రదేశంలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ జెండాను ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన ఉద్యోగులకు ఆమె ప్రశంసా పత్రాలను అందజేశారు. కాసానిగూడెంలోని విద్యుత్‌శాఖ మచిలీపట్నం సబ్ డివిజన్ కార్యాలయం వద్ద ఈఈ ఎం.భాస్కరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. సర్వజన ఆసుపత్రిలో జాతీయ జెండాను సూపరింటెండెంట్ సుందరచారి, డెప్యూటీ సూపరింటెండెంట్ జి. భానుమూర్తి జాతీయ జెండాను ఎగరవేశారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో 17వ డివిజన్ కార్పొరేటర్ సమతా కీర్తి జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.రవికుమార్, జిల్లా కేంద్ర గ్రంథాలయ అధికారి ఎంవీడీటీ నగేష్ పాల్గొన్నారు. మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బెల్లంకొండ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ [illegible] జాతీయ జెండాను ఎగురవేశారు. [illegible] నగరంలోని పలు సచివాలయాల వద్ద ఆయా డివిజన్ కార్పొరేటర్లు జెండాలను ఆవిష్కరించారు

పెడన: నియోజకవర్గంలో స్వాంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పెడన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రమేష్ (రాము) ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి, వైఎస్ చైర్మన్ ఎండీ ఖాజా, మాజీ చైర్‌పర్సన్ భండారు ఆనందప్రసాద్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, సచివాలయాల కన్వీనర్లు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులకు మిఠాయిలను పంచారు.

- మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి ఆవిష్కరించారు. కమిషనర్ బి.మహేంద్ర, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- పెడన శాఖ గ్రంథాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి, సీనియర్‌కౌన్సిలర్ కటకం ప్రసాద్, టీడీపీ నాయకులు వాహెబ్‌ఖాన్, గుజరాల్ పాల్గొన్నారు.
- మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాజులపాటి వాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ అచ్చుతరావు, ఎంపీడీవో రెడ్డయ్య, ఏవో శిరీష, పాల్గొన్నారు.
- తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు అబ్దుల్ రహమాన్ మస్తానా జాతీయ జెండాను ఆవిష్కరించారు. డీటీ మల్లికార్జునరావు, ఆర్ఐ మణికుమార్, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.
- పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొల్లూరి సత్యనారాయణ(చిన్నా), సురేష్‌కుమార్, పశుపతినా[illegible] తదితరులు పాల్గొన్నారు.
- మండలంలోని [illegible] జెండాను ఆవిష్కరించారు. పలు సచివాలయాల్లో సర్పంచులు, సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.
- పెడన టీడీపీ ఆధ్వర్యంలో స్థానిక 15వ వార్డు మెయిన్ రోడ్డులో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ బొడ్డు వేణుగోపాలరావు ఆవిష్కరించారు.
- సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుడివాడ రోడ్డులోని ఉర్దు ఘర్ కం షాదిఖాన వద్ద ఫౌండేషన్ ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉస్మాన్‌భాషా, మట్టా రాధాకృష్ణమూర్తి, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

నాగాయలంక: మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం.హరనాథ్ జాతీయపతాకం ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్ వద్ద స్టేషన్ ఇన్‌చార్జి ఏఎస్.ఐ గణేష్, స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భోగాది రాఘవరాణి, స్థానిక గ్రామ పంచాయతీలో జరిగిన వేడుకలలో గ్రామ సర్పంచి కైతేపల్లి అంకాలు, ఉప సర్పంచి తలశిల జెండా ఎగురవేసారు. మండల ఆర్యవైశ్యసంఘం నేతృత్వంలో సంఘం అధ్యక్షుడు చిట్టా సాంబశివరావు, చిట్టా శివనాగేశ్వరరావు గాంధీజీ, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు పూలమాలు వేసి జాతీయజెండా ఎగురవేశారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నాగాయలంక సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో స్కాలర్స్ ఇంగ్లిష్ మీడియం హైస్కూలు విద్యార్థుల సహకారంతో భారీ జాతీయ పతాకంతో పాఠశాల నుంచి గ్రామ ప్రధాన వీధుల్లో తిరంగా ర్యాలీ జరిపారు.

మోపిదేవి: మండలంలో పలు పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సుమారు 300 అడుగుల జాతీయ జెండాతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బుద్ద ప్రసాద్ పాల్గొన్నారు. జెడ్పీటీసీ మెడబలిమి మల్లిఖార్జునరావు, ఎన్‌ఛార్జి ఎంపీపీ నడకుదుటి జనసీకుమారి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు నడకుదుటి జనార్ధన్, గ్రామ సర్పంచ్ నందిగం మేరీరాణి, మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరావు, ఎంపీటీసీలు కడవకొల్లు సీతారామాంజనేయులు, కొమ్ము పవన్, రావి రత్నగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వీరరవి, జయంతి, ఎస్ఎంసీ చైర్మన్ సీహెచ్ లక్ష్మి నాగబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవనిగడ్డ: అవనిగడ్డలోని పలు ప్రాంతాల్లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పులిగడ్డ గురుకుల పాఠశాలలో, గాంధీక్షేత్రంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. [illegible] తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..

వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు జాతీయ జెండాని ఆవిష్కరించారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ తుంగల సుమతీదేవి, అవనిగడ్డ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గొర్రుముచ్చు ఉమా, పులిగడ్డలో సర్పంచ్ దాసరి విజయ్‌కుమార్ జాతీయ జెండాని ఆవిష్కరించారు. జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు రేపల్లె శ్రీనివాసరావుతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. సాయిజ్ఞాన మందిరం వద్ద స్వాతంత్ర్య దినోత్స వేడుకలు నిర్వహించారు.

ఘంటసాల మండలంలో...

ఘంటసాల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎంపీపీ వేమూరి రజనీ కుమారి జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాయం వద్ద తహసీల్దార్ బి.వి జయ ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లో జరిగిన వేడుకల్లో ఎస్ఐ కె.ప్రతాప్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక



జిల్లా కోర్టులో జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక



గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ ఉప్పాల హారిక



కలెక్టరేట్‌లో జెండాకు సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ డీకే బాలాజీ, జేసీ గీతాంజలిశర్మ

చిలకలపూడి(మచిలీపట్నం): మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమగ్రాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఎంతో మంది పాలకులు పేదలకు, బడుగు, బలహీనవర్గాలకు సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. ఈ ఫలాల ద్వారా వారు ఆర్థికాభివృద్ధి చెంది ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 1వ అదనపు జిల్లా న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో...

కలెక్టరేట్‌లో జాతీయజెండాను కలక్టర్ డీకే బాలాజీ ఎగురవేశారు. గౌరవవందనం స్వీకరించారు. తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేశారు. కలెక్టర్ మాట్లాడుతూ అనంతరం విద్యార్థులకు చాక్లెట్లను పంచిపెట్టారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బోర్డుపై సంతకాలు చేశారు. తదుపరి జాతీయ పతాకాన్ని చేతబూని విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ నుంచి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఇన్‌చార్జి డీఆర్వో బి.శ్రీదేవి, ఆర్డీవో ఎం.వాణి, డీఐపీఆర్వో ఎం.వెంకటేశ్వరప్రసాద్, కలెక్టరేట్ ఏవో వీరాంజనేయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ కార్యాలయంలో..

జెడ్పీ కార్యాలయంలో జాతీయజెండాను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక ఎగురవేశారు. అనంతరం గౌరవవందనం చేసి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. జెడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.



అవనిగడ్డ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు



కొమ్మారెడ్డి పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



ఘంటసాల ఎంపీడీవో కార్యాలయం వద్ద..



పెడన బీజేకేజెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థికి సైకిల్‌ను అందజేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనందప్రసాద్



విశ్వభారతి హైస్కూలులో జరిగిన వేడుకలలో..



నాగాయలంకలో గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘం నేతలు



సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..



సెయింట్ జాన్స్ పాఠశాల విద్యార్థుల ర్యాలీ



ముంజులూరు ఉన్నత పాఠశాలలో నగదు బహుమతి అందుకున్న విద్యార్థులు



నగరపాలక సంస్థ కార్యాలయంలో..

వృద్ధురాలు అదృశ్యం



ఘంటసాల: మండలంలోని శ్రీకాకుళం గ్రామానికి చెందిన ఎర్ర మల్లేశ్వరమ్మ అనే వృద్ధురాలు కనబడటం లేదని వచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ కె.ప్రతాప్ రెడ్డి గురువారం తెలిపారు. మల్లేశ్వరమ్మ బుధవారం తెల్లవారుజామున సుమారు 2.30 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిందన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులను ఆరా తీసిన ఆమె ఆచూకి లభ్యం కాకపోవడంతో మల్లేశ్వరమ్మ భర్త పూర్ణచంద్రరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ 9440796472 నంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు.

పవిత్రోత్సవాలు ప్రారంభం

బంటుమిల్లి: స్థానిక శ్రీ పద్మావతి, గోదా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాత్రి నుంచి పవిత్రోత్సవాలు పండితుల వేద మంత్రాల మధ్య వైభవంగా ప్రారంభమైనాయి. పలువురు దంపతుల త్రయాహ్నిక దీక్ష కార్యక్రమాల్లో భాగంగా విష్వక్సేన పూజ, పుణ్యాహవచన, దీక్ష ధారణ, అంకురారోపణ తదితర కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి 18వ తేదీ వరకు జరగనున్న ఉత్సవాలు ఆలయ నిర్మాణ అనంతరం తొలిసారి ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎస్.రాజ, జె.శరభయ్యగుప్త, యూపీఆర్ విఠల్, కమిటీ సభ్యులు, పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.